---

మెరిసే మేఘమాలిక ఉరుములు చాలుచాలిక

చెలితో మాటలాడనీ వలపే పాటపాడనీ   వలపే పాట పాడనీ

కమలాలే నా రమణి నయనాలై విరిసే

అద్దాలే నా చెలియ చెక్కిళ్ళై మెరిసే

ఆ నయనాల కమలాలలోనా -

నా జిలుగు కళలు చూసుకోనీ

ఆ అద్దాల చెక్కిళ్ళలోనా -

నా ముద్దులే దాచుకోనీ

మెరిసే మేఘమాలిక ఉరుములు చాలుచాలిక

మధుమాసం చెలిమోవిని దరహాసం చేసే

తెలిజాబిలి చెలిమోమున కళలారబోసే

ఆ దరహాస కిరణాలలోనా -

నను కలకాలం కరిగిపోనీ

ఆ కళల పండువెన్నెలలోనా -

నా వలపులన్ని వెలిగిపోనీ

మెరిసే మేఘమాలిక

www.telugulyrics.org



Contributed By: Satyanarayana Sarma